

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

సోమవారం 15- 04 - 2025

4 పేజీలు



## రైతు మేలుకోరే కూటమి ప్రభుత్వం

**ఆగరులో రూ .1.10 కోట్లతో కాలవలపై గ్రావెల్ రహదారులకు శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు ,**





పాలకొల్లు, ఏప్రిల్ 14,మనం ప్రతినిధి రాష్ట్రంలో రైతు మేలుకోరే పనులకే అధిక ప్రాధాన్యతరిస్తూ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు మండలం ఆగరు గ్రామంలో మన రైతు, మన రామానాయుడు కార్యక్రమం లో 1.10 కోట్లతో పంట కాలువల వెంబడి గ్రావెల్ రహదారులు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.నేడు చంద్రబాబు రైతులకు అవసరమైన పనులకు ప్రాధాన్యతనిస్తూ ఇరిగేషన్ వ్యవస్థను గాడిలో పెడుతున్నారన్నారు . రూ కోట్లతో పంట కాలువలు, డ్రైన్లు, ప్రాజెక్టులు రిజర్వాయర్లు ఇలా అన్ని పనులతో రాష్ట్రమంతా ఓ పెద్ద పండుగ వాతావరణం కనిపిస్తుందనీ మంత్రి రామానాయుడు తెలిపారు.చంద్రబాబు పోలవరం ప్రాజెక్టుతో పాటు అన్ని ప్రాజెక్టులు, రిజర్వాయర్లను, కాలువల ప్రక్షాళన పనులను పెద్ద ఎత్తున చేపడుతున్నారన్నారు.వేసవి రోజుల్లో సైతం కరువు ప్రాంతమైన రాయలసీమలో సాగు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా రిజర్వాయర్లన్ని నీటితో కళకళలాడడం కుటమి ప్రభుత్వ విజయంగా తెలిపారు.చంద్రబాబు గాడి తప్పిన పాలనను దారిలో పెడుతూనే, అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు, రైల్వే జోన్ సాధించారన్నారు.చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీల మేలు కలయిక ఎన్డీఏ కూటమి ప్రభుత్వం భారతదేశాన్ని ప్రపంచంలోనే బలమైన శక్తిగా తయారు చేస్తుందన్నారు.నదుల అనుసంధానం చేసి రాష్ట్రంలో కరువు లేకుండా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదిరాజుఅర్జున్ రాజు, కలిదిండి శ్రీనివాసరాజు, అల్లూరి సత్యనారాయణ రాజు, పంచగల సైమన్, ఇంజేట్టీ చిట్టిబాబు, కాకిలే టి రామారావు, పులిదిండి మధు, యల్ల నరసింహ స్వామి,కోడి విజయ భాస్కర్, ఇంటి శ్రీరాముడు పెనుమత్స, రాంబద్ర రాజు, పులఖండం వీర రాఘవులు,కుక్కల సత్యనారాయణ, కందిపోయిన నాగరాజు, తదితరు నాయకులు పాల్గొన్నారు

## అక్రమాల్లో "జయం" కమిషన్లలో " ప్రకాశం"

- దుర్గగుడి ఈవో పేషి లొ..
- అక్రమార్కుడు..
- భ్రమరాంబ శిష్యుడు దే రాజ్యం..
- అప్పట్లో సజ్జల రామకృష్ణారెడ్డి పేరు చెప్పి బెదిరింపులు..
- కూటమి ప్రభుత్వంలోనూ చేస్తున్న అవినీతి దందా..





విజయవాడ, ఏప్రిల్ 14 (మనం ప్రతినిధి) దుర్గగుడిలో భ్రమరాంబకు అత్యంత నమ్మకమైన ఉద్యోగి ఎవరు అని అడగగానే అందరూ ఈవో పేషి లొ ఉన్న అక్రమార్కుడు గురించే చెప్తారు. కమిషన్లు, కక్కుర్తి , అన్నిట్లోనూ "జయం" మనదే అని.. అక్రమాల్లో "ప్రకాశ"వంతంగా దూసుకుపోతున్న ఆ ఉద్యోగి ఈవో పేషి లొ పాతుకు పోయారు. ప్రతి పనికి ఆయనకి ముడుపులు ఇవ్వాల్సిందే. భ్రమరాంబకు అత్యంత నమ్మకమైన వ్యక్తి. అంతే తాత్కాలిక ఉద్యోగిగా ఉన్న ఆయనకు పరిమినెంట్ చేశారు. అప్పటివరకు అందరితో బాగా ఉండే అతనులో మార్పు వచ్చింది. ప్రతి పనికి యి ఓ కు తెలియకుండా వసూళ్లు చేస్తూ బా స్ కి ఇవ్వాలని పేర్కొంటూ వసూళ్ల పర్వంలో తనకు ఎదురులేదని చెబుతూ ఉంటాడు. పారిశుద్ధ్య విభాగంలో ఎంతమంది పనిచేస్తున్నారు. అసలు ఉండేది కొద్ది మంది అయితే అందుకు అదనంగా డబల్ సంఖ్య చూపిస్తూ ప్రస్తుత ఈవోకు గతంలో పనిచేసిన ఈవోలుకు ఆయన మస్కా కొట్టడంలో నేర్పరి అని ఆలయ ఉద్యోగులే వాపోతూ ఉంటారు. అమ్మవారి సన్నిధిలో పారిశుద్ధ్య విభాగంలో ఎంతమంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారికి విధిగా జీతాలు అందుతున్నాయా లేదా అందుకు సంబంధించిన పూర్తి సమగ్ర సమాచారం ప్రస్తుత ఈవో రామచంద్రరావు దృష్టి సారిస్తే జరుగుతున్న లోపాలు బయటపడే అవకాశం ఉందని ఆలయ ఉద్యోగులు వాపోతున్నారు. అమ్మవారి సన్నిధిలో పారిశుద్ధ్య విభాగ పర్యవేక్షణ, ఈవో పేషీ నిర్వహణ , గత కొన్ని ఏళ్లుగా ఈ ఉద్యోగి చెక్కబట్టి చేస్తున్న తీరుపై విమర్శలు వస్తున్నాయి. వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి పేరు చెప్పి జగన్మోహన్ రెడ్డి పాలనలో ఉద్యోగులను బెదిరిస్తూ భ్రమరాంబ ఆ పార్టీకి దగ్గరగా ఉండడంతో శాశ్వత ఉద్యోగం పొందిన అతనే ఇప్పుడు మరల కూటమి ప్రభుత్వంలోనూ తన అవినీతిని ఈవో పేషి. అడ్డగా మార్చుకుని అక్రమాలకు పాల్పడుతున్నారని ఈ అవినీతిపరుడుపై దేవాదాయ శాఖ కమిషనర్ దుర్గ గుడి ఈవో రామచంద్రరావు చర్యలు చేపట్టాలని బాధిత ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రైతులతో మంత్రి నాదెండ్ల ముఖాముఖి

- ఎన్టీఆర్ జిల్లా పైడూరు పాడు రోడ్డు వెంబడి కల్లాలో రైతులతో మంత్రి నాదెండ్ల సమావేశం
- నేలపై కూర్చుని రైతు సమస్యలు విన్నమంత్రి
- అకాల వర్షానికి ఇబ్బంది లేకుండా భవిష్యత్తులో 50 శాతం సబ్సిడీతో టార్పాలను అందించాలని అధికారులకు ఆదేశించిన మంత్రి
- ౖైతుకు కష్టం.. నష్టం కలిగితే సహించేది లేదులి
- నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తాం
- చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తాం
- అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్లతో సేకరిస్తాం
- రైతుకు భరోసా కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్







విజయవాడ ఏప్రిల్ 14 మనం బ్యూరో రైతుకు కష్టం.. నష్టం కలిగితే సహించేది లేదని.. నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్.. కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణప్రసాద్‌తో కలిసి గొల్లపూడి మార్కెట్‌యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రాయనపాడు, పైడూరుపాడులో పర్యటించి, రైతుల ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిందన్నారు. చిన్నచిన్న లోటుపాట్లు ఉన్నా సరిదిద్దుకొని ముందడుగు వేయడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రివర్యులు కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు.ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్యమైనందున ఈ-పంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని.. ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా నిలిచిందని, గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ. 400 కోట్ల బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. రైతులు ఇబ్బందిపడేలా మిల్లర్లు వ్యవహరించొద్దన్నారు. ఎన్‌టీఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు అయినా రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని, రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చుని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు.మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈ నేపథ్యంలోనే మంత్రివర్యులు క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, బుడమేరు వల్ల నష్టం వాటిల్లినా ఈసారి చాలా ఎక్కువ దిగుబడి వచ్చిందని, ప్రకృతి సహకరించిందని పేర్కొన్నారు. ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని శాసనసభ్యులు స్పష్టం చేశారు.పర్యటనలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట దగ్గర గోదావరిలో ఇద్దరు యువకులు గల్లంతు



**సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించిన మంత్రి కందుల దుర్గేష్**

**ఎస్డీఆర్ఎఫ్, గజ ఈతగాళ్లు, ఫైర్, మత్స్య శాఖ సిబ్బంది, పోలీసుల సాయంతో మృతదేహాల కోసం గాలింపు**

**గల్లంతైన యువకులు ప్రవీణ్ (15), హర్ష(18) లు నిడదవోలు, రాజమండ్రికి చెందిన వారిగా గుర్తింపు**

**బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి దుర్గేష్ హామీ**



నిడదవోలు ఏప్రిల్ 14 మనం న్యూస్ నిడదవోలు పట్టణం చర్చి పేటకు చెందిన ఇద్దరు యువకులు ప్రవీణ్ (15), హర్ష(18) లు విజ్జేశ్వరం సమీపంలోని సీతంపేట – మద్దూరులంక బ్యారేజ్ దగ్గర గోదావరిలో ఈతకు దిగి గల్లంతవడం బాధాకరమని మంత్రి కందుల దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం విషయం తెలియగానే హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కాకినాడలోని ఎస్డీఆర్ఎఫ్ బృందం,స్థానికంగా ఉన్న గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది, మత్స్యశాఖ సిబ్బంది, పోలీసుల సాయంతో దాదాపు గంటకు పైగా గాలింపు చర్యలు చేపట్టారు. లోతు దాదాపు 100 అడుగులు ఉండటం వల్ల యువకుల జాడ ఇంకా తెలియలేదని, గాలింపు చర్యలను తీవ్రతరం చేశామని వివరించారు. ఎంత ఆలస్యమైనా గల్లంతైన యువకులను వెలికితీసి తీరుతామన్నారు. ఇప్పటికే ఆదేశాలు జారీ చేశానన్నారు. బంగారు భవిష్యత్ ఉన్న ఇద్దరు చిన్నారులను చిన్నవయసులో గల్లంతు కావడం తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతమన్నారు. వారి ఆవేదన చూస్తుంటే గుండె తరుక్కుపోయేలా చేసిందన్నారు. ఈ విషయమై ఇప్పటికే సీఎంవో స్థాయి అధికారులతో చర్చించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రభుత్వ సాయంతో సహాయక చర్యలను ముమ్మరం చేశామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావత్రుతం కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి దుర్గేష్ అభిప్రాయపడ్డారు.విద్యార్థులకు చదువుతో పాటు భద్రతా చర్యలు ఏ రకంగా ఉండాలి, నివారణ ఏంటి అనే తదితర అంశాలపై పాఠశాల, కళాశాల స్థాయుల్లోనే అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వెల్లడించారు. ప్రతి ఏటా ఈ తరహా ఘటనలు రివాజుగా మారడం బాధాకరంగా ఉందన్నారు.గోదావరి పరిసర ప్రాంతాల్లో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు, సమాజంలో పౌరులకు ఈ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. వివరాల్లోకి వెళ్తే ప్రవీణ్ పదో తరగతి, హర్ష ఇంటర్మీడియట్ చదువుతున్నారు. వీరిద్దరూ మరికొంతమంది యువకులతో కలిసి విజ్జేశ్వరం దగ్గర సీతంపేట– మద్దూరులంక సమీపంలో గోదావరిలో స్నానానికి దిగారు.నది లోతు తెలియక లోపలికి వెళ్లి మునిగి గల్లంతయ్యారు.గల్లంతైన ఇద్దరు యువకుల్లో ప్రవీణ్ తండ్రి ప్రభుత్వ ఆస్పత్రిలో అంబులెన్స్ డ్రైవర్ గా పనిచేస్తున్నారు. తల్లి కువైట్ లో ఉంది. వారికి విషయం చేరవేశాం. మరో యువకుడు హర్ష తల్లి రాజమండ్రిలో నర్స్ గా పనిచేస్తుందని తెలిసిందని మంత్రి దుర్గేష్ విషయాలను మీడియాకు వెల్లడించారు.ఇలాంటి ఘటనలు హృదయవిదారకమని, ఏ తల్లిదండ్రులకూ తమ కళ్లముందే పిల్లల్ని కోల్పోయే పరిస్థితి రాకూడదని బాధాతప్త హృదయంతో తెలిపారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

## ఎమ్మెల్యే సుజనా చౌదరి

విజయవాడ ఏప్రిల్ 14 (మనం ప్రతినిధి)బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయ( సుజనా చౌదరి) అన్నారు. భవానిపురం, 41 వ డివిజన్ అంబేద్కర్ సొసైటీ సెక్రెటరీ పెరికల నాగభూషణం ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని కూటమి నేతలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి అందరికి సమాన హక్కులు కల్పించిన మహెూన్నత వ్యక్తి అంబేద్కర్ అని కీర్తించారు. దేశంలో నేడు అన్ని వ్యవస్థలు, క్రమ పద్ధతిలో నడుస్తున్నాయంటే దానికి డా.బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమని తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచానికి చాటిన అతి కొద్దిమందిలో అంబేద్కర్ ఒకరని తెలిపారు. ఆయన చదువుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని, ఎన్నో కష్టాలు ఎదురైనా ఎంతో పట్టుదలగా చదువుకున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.అనంతరం మాలపల్లి లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం సుజనా మిత్ర ఏర్పాటు చేశామన్నారు. డివిజన్లలోని సమస్యలను వారికి తెలపాలని సూచించారు.పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనబడుతుంది సుజనా చౌదరిపశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి జరగడంలేదని మాజీ ఎమ్మెల్యే వేలంపల్లి శ్రీనివాసరావు విమర్శించారని విలేకరి ప్రశ్నించగా పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనబడుతుందని సుజనా ఎద్దేవా చేశారు. వేలంపల్లి శ్రీనివాస్ అభివృద్ధి కళ్ళకు గంతలు కట్టే ప్రయత్నం మానుకోవాలని సూచించారు .నియోజకవర్గంలో పర్యటించి పశ్చిమ అభివృద్ధిని చూడాలని సుజనా చౌదరి వెల్లంపల్లి కి సలహా ఇచ్చారు. కార్యక్రమంలో సెంట్రల్ జి యస్ టి అసిస్టెంట్ మేనేజర్ ఏం నాగరాజు, పత్తి నాగేశ్వరరావు, బబ్బురి శ్రీరామ్, సందీప్, వినోద్, కన్ని , పెయ్యేల దాసు, తదితరులు పాల్గొన్నారు.



### భావితరాలకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్

ఎన్డీఏ కూటమి నేతల ఆధ్వర్యంలో నాలుగు స్తంభాల సెంటర్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఎమ్మెల్యే సుజనా చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్డీఏ కూటమినేతలు నాగుల్ మీరా, అడ్డూరి శ్రీరామ్, కామా దేవరాజ్ లతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుజనా మాట్లాడుతూ భావితరాలకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. భారతదేశాన్ని రాచరికం నుంచి ప్రజాస్వామ్య దేశంగా మనుగడ సాగించడానికి అంబేద్కర్ భారత ప్రజలకు రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైందని ప్రజాస్వామ్య దేశంగా భారత్ పరిఢవిల్లుతోందన్నారు .అణగారిన వర్గాలకు హక్కులు కల్పించిన ప్రదాత అంబేద్కర్ అని కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో అంబేద్కర్ విగ్రహాలను కూడా పట్టించుకోక నిర్లక్ష్యం చేశారని తెలిపారు. గత ఏడాది ఎన్నికల పర్యటనలో భాగంగా పశ్చిమ లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలను చూసి బాధపడ్డారని అన్నారు.అంబేద్కర్ విగ్రహాలన్నీ సుందరీకరణ పనులు చేపట్టి ఆధునికరిస్తామని ఆరోజు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. టిడిపి అధికార ప్రతినిధులు నాగుల్ మీరా మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి పశ్చిమ లో విద్యా,వైద్యం మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ సమగ్రమైన అభివృద్ధి ప్రణాళికను రూపొందిస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.కార్యక్రమంలో కూటమి నేతలు మంటి కోటేశ్వరరావు,గుడివాడ నరేంద్ర రాఘవ, మద్ది రాజీవ్ కృష్ణ, పచ్చిపులుసు శివప్రసాద్, పైలా సురేష్,రెడ్డిపల్లి రాజు,యేదుపాటి రామయ్య, ఏలూరి సాయి శరత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, గన్నవరపు శ్రీనివాస్, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

### ఐక్యంగా ముందుకు వెళ్దాం
### ఎమ్మెల్యే సుజనా చౌదరి

జై భీమ్ మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో పాత రాజరాజేశ్వరి పేటలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఎమ్మెల్యే సుజనా చౌదరి, టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఐక్యంగా ముందుకు వెళ్దామని ఎమ్మెల్యే సుజనా చౌదరి పిలుపునిచ్చారు. తనకు అత్యధిక మెజారిటీ ఇచ్చిన పశ్చిమ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తన పాలన ఉంటుందన్నారు. ఓటు వేయని వారికి కూడా సంక్షేమం అందాలనేదే తన అభిమతం అన్నారు. మాజీ ఎమ్మెల్యే వైసీపీ కార్పొరేటర్లు లేనిపోని విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే సుజనా కోరారు.కార్యక్రమంలో కూటమి నేతలు జ్యోతుల విజయ్, నున్న కృష్ణ, లెవిన్ బాబు, గాయత్రి, వసుంధర, దేవకి తదితరులు పాల్గొన్నారు. ఐక్యంగా ముందుకు వెళ్దాం ఎమ్మెల్యే సుజనా చౌదరి జై భీమ్ మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో పాత రాజరాజేశ్వరి పేటలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఎమ్మెల్యే సుజనా చౌదరి, టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఐక్యంగా ముందుకు వెళ్దామని ఎమ్మెల్యే సుజనా చౌదరి పిలుపునిచ్చారు. తనకు అత్యధిక మెజారిటీ ఇచ్చిన పశ్చిమ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తన పాలన ఉంటుందన్నారు. ఓటు వేయని వారికి కూడా సంక్షేమం అందాలనేదే తన అభిమతం అన్నారు. మాజీ ఎమ్మెల్యే వైసీపీ కార్పొరేటర్లు లేనిపోని విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే సుజనా కోరారు.కార్యక్రమంలో కూటమి నేతలు జ్యోతుల విజయ్, నున్న కృష్ణ, లెవిన్ బాబు, గాయత్రి, వసుంధర, దేవకి తదితరులు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ 34 వ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ బిజెపి ఎస్సీ నాయకురాలు బొడ్డు నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే సుజనా చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఖుద్దూస్ నగర్ లో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే సుజనా హామీ ఇచ్చారు.కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, అడ్డూరి శ్రీరామ్ బుల్లా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. 35వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు భూదాల నందకుమారి ఆధ్వర్యంలో పెజ్జోని పేటలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో కూటమినేతలు బొడ్డు నాగలక్ష్మి, లెవిన్ బాబు, ప్రదీప్ రాజ్, సునీత తదితరులు పాల్గొన్నారు. హెచ్.బీ కాలనీ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు జెట్టి రామారావు, సెక్రెటరీ దాసరి బుజ్జి , కోటేశ్వరరావు, అలీ, వాణి, మేరీ, నజీబ్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు

## లగ్జరీ స్కూటర్ పోర్ట్‌ఫోలియోను పరిచయం చేసిన వెస్పా



గాంధీనగర్ ఏప్రిల్ 14 మనం న్యూస్: శైలి, స్వేచ్ఛలకు పర్యాయపదంగా ఉన్న లెజెండరీ స్కూటర్ బ్రాండ్ వెస్పా, మహెూన్నతమైన లగ్జరీ స్కూటర్‌లను అందిస్తూనే విలాసవంతమైన జీవనశైలి అనుభవాలను అందించడంలో తనకంటూ ఒక కొత్త దిశను ప్రకటించింది. విజయవాడలో జరిగిన ఆకర్షణీయమైన ఆవిష్కరణ వేడుకలో, వెస్పా, ఏప్రిలియా కోసం అధీకృత మోటోప్లెక్స్ డీలర్ అయిన ఇన్నోవియా మోటర్స్ అద్భుతమైన 2025 వెస్పా పోర్ట్‌ఫోలియోను ప్రదర్శించింది. వీటిని కరూర్ వైశ్యా బ్యాంక్ మాజీ మేనేజర్ కె. శ్రీనివాస్, ఎస్బీఐ బ్రాంచ్ మేనేజర్ బాబురావు, శ్రీ వెంకట కనక దుర్గా ట్రావెల్స్ గుండ్ల పుల్లారావుతో పాటుగా ఇన్నోవియా మోటార్స్ ఎండీ భాను ప్రకాష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 2డబ్ల్యూ డొమెస్టిక్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ రఘువంశీ మాట్లాడుతూ, కొత్త వెస్పాలు అత్యాధునిక సాంకేతికత, అత్యుత్తమ పనితీరు, సాటిలేని అమ్మకాల తర్వాత, సేవలకు హామీని అందిస్తాయని అన్నారు.

## గొల్లప్రోలులోవాడ,వాడలాఅంబేద్కర్ జయంతివేడుకలు



గొల్లప్రోలు ఏప్రిల్ 13 మనం న్యూస్, గొల్లపల్లి నగర్ పంచాయతీ పరిధి వివిధ ప్రాంతాలలో వివిధ ప్రభుత్వలయాలుకార్యాలయాలు వివిధ ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో ఘనంగా అధికారులుప్రముఖులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత వైభవపితంగా నిర్వహించారు దీనిలో భాగంగా గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయంమండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల అభివృద్ధి అధికారి స్వప్న కమిషనర్ కన్నారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు అలాగే వివిధ ప్రాంతాల రంగప్ప చెరువు దళితవాడ పాపయ్య సావిడి వీధి ఎస్సీ పేట నందు అధికార ప్రతిపక్ష నేతలు సైతం అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల అర్పించి జోహార్లు అర్పించారు ఈ కార్యక్రమాలలో పలువురు అధికారులు అధికార ప్రతిపక్ష నేతలు కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ 134 జయంతి వేడుకలు అంబరాన్ని అంటే విధంగా జరుపుకున్నారు,

## ప్రభుత్వం రైతులు
## పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి

కాకినాడ మాజీ ఎంపీ, వంగా గీత,



గొల్లప్రోలు ఏప్రిల్ 12 మనం న్యూస్, గొల్లప్రోలు మండలం ఏపీ మల్లవరం సీతానగరం లక్ష్మీపురం ఆయకట్టు భూముల రైతులను ఆదివారం కాకినాడ మాజీ పార్లమెంటు సభ్యురాలు పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి వంగా గీతా విశ్వనాథం పరామర్శించి రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు దీనిలో భాగంగా వేసవి పంట వరి కోతలు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో లక్ష్మీపురంసీతానగరంమల్లవరం గ్రామాల లో ఆరుగాలంశ్రమించిరైతన్నలు పండిం చిన ధాన్యానికి ప్రభుత్వం సరైన మద్దతు ధర కల్పించకపోవడంతో అన్నదాతలు మల్లవరంలక్ష్మీపురంరోడ్లపైధాన్యపు రాశులను రోడ్డుపైనే వదిలేసిన పరిస్థితి పై కాకినాడమాజీపార్లమెంట్ సభ్యురాలు వంగా గీత రైతు కష్టాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం మాజీ ఎమ్మెల్యే వంగాగీత ఇలామాట్లాడారు కూటమి ప్రభుత్వం రైతు శ్రమను గుర్తించాలన్నారుఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి ప్రభుత్వం సరైన మద్దతు ధర కల్పించాలని రైతుల పక్షాన పిఠాపురం వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యురాలు వంగా గీత డిమాండ్ చేశారు గత వైయస్సార్ ప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యానికి అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సరైన మద్దతు ధర కల్పించి 75 కేజీల ధాన్యం బస్తా 2000 నుంచి 200200 ధర పలికించి రైతులు అండగా నిలిచిన ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వమే అని మాజీఎంపీవంగాగీత తెలియపరిచారు ఇకనైనా కూటమి ప్రభుత్వం రైతుల పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర కల్పించి అన్నదాత కుటుంబాలను ఆదుకోవాలని రైతుల పక్షాన పిఠాపురం మాజీ శాసనసభ్యులు శ్రీమతి వంగా గీతా విశ్వనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఆమె వెంట గొల్లప్రోలు జడ్పిటిసి ఉలవకాయల నాగలావరాజు గొల్లప్రోలు ఎంపీపీ అరగుల రామన్న దొర అచ్చయ్యమ్మ దంపతులు పలువురు మాజీ ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు వైఎస్ఆర్ పార్టీ అభిమానులు వంగా గీత మిత్ర మండలిసభ్యులుకార్యక్రమంలో పాల్గొన్నారు

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే సుజనా చౌదరి



విజయవాడ ఏప్రిల్ 14 (మనం ప్రతినిధి) చలో బస్తీ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యాధరపురంలో ఎమ్మెల్యే సుజనా మొక్కలు నాటారు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 39 వ డివిజన్ లో మాలెం పాటి భాస్కరరావు పాఠశాల వద్ద ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, కూటమినేతలతో కలిసి ఎమ్మెల్యే సుజనా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గావ్ బస్తీ చలో అభయాన్ లో భాగంగా అంబేద్కర్ జయంతి రోజున మొక్కలు నాటడం సంతోషకరమన్నారు.ప్రధాని మోడీ పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను భారతీయ జనతా పార్టీ కొనసాగిస్తుందని సుజనా చౌదరి తెలిపారు

## ఘనంగా అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలు.

- అంబేద్కర్ మార్గ దర్శకాలను భవిష్యత్ తరాలకు అందించాలి.
- యు.వెంకటేశ్వరరావు ఆత్రేయపురం మండల బిజెపి అధ్యక్షుడు.





ఆత్రేయపురం: ఏప్రిల్ 14, (మనం ప్రతినిధి)సమాజ అభివృద్ధికి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి, ఆలోచనలు మార్గదర్శకంగా తీసుకుని భవిష్యత్తు తరాలకు అందించటానికి ప్రతీ ఒక్కరూ కృషి చెయ్యాలని, అదే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళని ఆత్రేయపురం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు యు వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన ఆత్రేయపురం గ్రామంలో స్థానిక పెద్దపేటలో ఆత్రేయపురం ఎస్సై రాము, బిజెపి గుంటూరు జిల్లా ఇంచార్జ్ తవనంపూడి రామకృష్ణారెడ్డి, బిజెపి నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాము మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ సమాజ అభివృద్ధి కొరకు వారి ఆలోచన, మేధాశక్తితో చక్కని రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి అన్ని హక్కులను కల్పించే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని మనం చక్కగా అమలు పరుస్తున్నామని అన్నారు. బిఆర్ అంబేద్కర్ మార్గదర్శకాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. తమనంపూడి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా విద్య వల్లనే సామాజిక న్యాయాన్ని ప్రజలకు అందించవచ్చునని నమ్మారని పేర్కొన్నారు. స్త్రీ విద్యకు కృషి చేశారన్నారు. ఆయన పోరాటాన్ని మనం ఎప్పటికీ మరచిపోకుండా, స్ఫూర్తి దాయకమైన వారి ఆలోచనలను, మార్గదర్శకాలను, ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని, ఆ విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉమ్మిడిశెట్టి వేంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా ఇన్చార్జి తమనంపూడి రామకృష్ణారెడ్డి, యువమోర్చ రాష్ట్ర కార్యదర్శి కాలబత్తుల చిన్నారి, కిసాన్మోర్చ జోనల్ ఇన్చార్జి రమేష్ వర్మ, మాజీ మండల అధ్యక్షులు నడుంపల్లి సుబ్బరాజు, లీగల్ సెల్ కన్వీనర్ అల్లు భాస్కరావు, బూత్ అధ్యక్షులు పడాల నాగేశ్వరరావు, రావులపాలెం మండల అధ్యక్షుడు కొవ్వూరు వెంకట కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ, మాజీ సర్పంచ్ కాలాబత్తుల సితాబ్బులు, పొలిమాటి శ్రీను, దళిత నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రావులపాలెంలో పేదలకోసం నిత్యాన్నదానం











- ఆనాడు అన్నపూర్ణగా డొక్కా సీతమ్మ.
- ఈనాడు అన్నదాతగా చిన్నం తేజరెడ్డి.

రావులపాలెం: ఏప్రియల్ 14, (మనం ప్రతినిధి వెంకటేశ్వరరావు ఉమ్మిడిశెట్టి)కోనసీమ ముఖద్వారం రావులపాలెం లో పేదలకోసం సంవత్సర కాలంగా నిత్యాన్నదానం నిర్వహిస్తున్న చిన్నం తేజరెడ్డి. ఆనాడు గోదావరి జిల్లాలలో నిత్యాన్నదాతగా, అన్నపూర్ణగాను ప్రసిద్ధి చెందిన వ్యక్తి డొక్కా సీతమ్మ. గోదావరి మధ్యస్థంగా కల డెల్టా ప్రాంతంలోని డెల్టాగన్నవరం లేదా లంకల గన్నవరం అని పిలువబడే ఊరిలో ఇల్లాలుగా ప్రవేశించిన ఈమె ఆ ప్రాంతములలో తరచు వచ్చే వరద కారణంగానూ అతివృష్టి, అనావృష్టిల కారణంగానూ పలు ఇబ్బందులకు గురయ్యే ఆ ప్రాంత గ్రామాల పేదలను ఆదుకొంటూ, వచ్చిన వారికి లేదనకుండా నిత్యాన్నదానం జరిపిన మహాఇల్లాలు. 'అన్నమో రామచంద్రా' అన్నవారి ఆకలి తీర్చిన మహా ఇల్లాలు. ఆమె తాను అన్నదానంచేసి, విశ్వమానవతకు అద్దం పట్టిన మహిళామణి డొక్కా సీతమ్మ. ఈనాడు కోనసీమ ముఖద్వారం రావులపాలెం లో పేదలకోసం సంవత్సర కాలంగా నిత్యం మధ్యానం 12 గంటల నుండి 2 గంటల వరకూ సుమారుగా 200 నుండి 300 మందికి నిత్యం అన్నదానం చేస్తున్న అన్నదాత ప్రముఖ పారిశ్రామికవేత్త చిన్నం తేజరెడ్డి.భారతీయ సాంప్రదాయంలో 'అన్నం పరబ్రహ్మ స్వరూపమ్' అని పేర్కొనడం మనం వింటున్నాం. అన్నదానానికి మించిన దానంలేదని విశ్వసించి, ఆకలిగొన్న వారికి అన్నం పెట్టడమే ధ్యేయంగా 'అతిథి దేవోభవ' అన్నపదానికి ఉదాహరణగా నిలిచిన వ్యక్తి తేజరెడ్డి. తేజరెడ్డి ఎలాంటి ఆకాంక్షలు లేకుండా పేద ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో, ఎంతో గొప్ప మనసుతో నిత్య అన్నదానం మా ప్రాంతం రావులపాలెం లో నిత్యం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమం ఇలానే కొనసాగాలని, పేదలకు పట్టుడన్నం పెడుతున్న తేజరెడ్డి కుటుంబం సుభిక్షంగా ఉండాలని, మరింత మంది పేదలకు సహాయ సహకారాలు అందించాలని స్థానికులు కోరుతూ ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్స వాలు



కాట్రేనికోన ఏప్రిల్ 14 మనం న్యూస్ కాట్రేనికోన పంచాయతీ బులా వారి పేట గ్రామం లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమం లో ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు .కాట్రేనికోనలో స్థానిక పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కందికుప్ప, పల్లంకుర్రు, చెయ్యేరు పంచాయతీ కార్యాలయం లలో ఆయా సర్పంచ్ లు చల్లగల వెంకట లక్ష్మి అప్పారావు , నాతి అలివేణి సత్యనారాయణ, చెల్లి సురేష్, పల్లం, చిర్రయాణం, బంటుమిల్లి, పెనుమళ్ళ, ఉప్పు డి, గెద్దన పల్లి, కుండలేశ్వరం, నడవపల్లి, బ్రహ్మశమేధ్యం, దొంటికుర్రు పంచాయతీ ల యందు ఆయా సర్పంచ్ లు పంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ సునీల్ కుమార్,ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీపీ కోలాటి సత్యవతి సత్యం, జడ్పీటీసీ నేల కిషోర్, ఎంపీడీఓ ఎస్ వి చలం, డిప్యూటీ ఎంపీడీఓ బి మమత , పోలీస్ స్టేషన్ ఎస్ ఐ , ఐ అవినాష్ ,విద్యుత్ కార్యాలయం వద్ద ఎలక్ట్రికల్ ఏ ఈ మానేపల్లి శ్రీనివాస రావు,కాట్రేనికోన, పల్లంకుర్రు పి హెచ్ సి వైద్యాధికారులు నీలిమ,బి స్వాతి, చెయ్యేరు అగ్రహారం లో మండల బి జె పి అధ్యక్షులు మట్టా సూరిబాబు, అగ్రికల్చర్ కార్యాలయం నందు ఏ ఓ కె ప్రవీణ్, కాట్రేనికోన గేట్ సెంటర్ లో , రాష్ట్ర టీడీపీ కార్యదర్శి నాగిడి నాగేశ్వర రావు ,మండల వైసీపీ కన్వీనర్ నల్లా నరసింహ మూర్తి, , చెయ్యేరు లోమండల టీడీపీ అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు కందికుప్ప లో ఆకాశం శ్రీను, ఏడిద సుబ్బి, చల్లగల అప్పారావు, పల్లంకుర్రు లో ఇసుకపట్ల వెంకటేశ్వర రావు, బలుసుతిప్పి లో మల్లాడి ఏడుకొండలు, నవభారత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అంగాడి రేవతి తదితరులు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయా గ్రామాల్లో అంబేద్కర్ శిలా విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే మండలం లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాట శాలల్లో అంబేద్కర్ చిత్ర పటాలకు ఆయా పాటశాలల ప్రాధా నోపాధ్యాయులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కాట్రేనికోన మండలం లోని వాడవాడలా అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, కేక్ కట్ చేసి అందరికి పంచారు. అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ లు, వార్డ్ మెంబెర్స్, పంచాయతీ కార్యదర్శులు జే వి వి సత్యనారాయణ, ఎం టీ వి వర్మ, వి వెంకట రమణ, నాగేంద్ర, మోకా అప్పాజీ, జే శ్రీను, జే బాలయోగి, సచివాలయం సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆలోచన విధానమే ఈ దేశానికీ శరణ్యం

- **కొత్తపేట నియోజకవర్గ దళిత ఐక్యవేదిక.**
- **సమానత్వం, సామాజిక న్యాయం, అంటరానితనం నిర్మూలన వంటి హక్కుల కోసం పోరాడిన ఏకైక మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.**





కొత్తపేట ఏప్రిల్ 14 మనం న్యూస్. పేదల ప్రజల ఆశా జ్యోతి, విశ్వరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వేరె జయంతి సందర్భంగా కొత్తపేట నియోజకవర్గం దళిత ఐక్యవేదిక సభ్యుల ఆధ్వర్యంలో ఘనమైనా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రావులపాలెం, ఆత్రేయపురం మండలాల్లోని ముఖ్య కూడళ్ళలో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేస్తూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం కోణాల అంబేద్కర్, పాలింగి రవిచంద్ర, కప్పల సునీల్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పేద దళిత కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఉన్నతమైన విద్యను అభ్యసించి తాను ఎదుర్కొన్న అవమానాలు తరువాతి తరం ఎదుర్కొకూడదు అనే సంకల్పం తో తన లక్ష్యసాధన వైపు పయనిస్తూ సమానత్వం, అంటరానితనం నిర్మూలన, సామాజిక న్యాయం, హక్కుల కోసం పోరాడారు. అంటరానితనం వివక్షను ఎదుర్కొన్న అంబేద్కర్ దాన్ని రూపుమాపడానికి ఆయన చేసిన పోరాటం రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలే పేద, బడుగు బలహీన వర్గాలకు ఫలాలుగా అందుతున్నాయి. దళిత వర్గాలకు సమానత్వానికి దోహదపడ్డాయి. ఆయన కల్పించిన హక్కుల ద్వారా విద్య ఉద్యోగం రాజ్యాధికారం పేద బడుగు బలహీన వర్గాలు పొందగలుగుతున్నారన్నారు. దళిత వర్గాలు వివక్షకు గురవుతున్న ఆ రోజుల్లో ఆయన అంతటి విద్యను అభ్యసించారంటే చాలా గొప్ప సాహసమని, ఆయన అంతటి పట్టుదలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని, విద్య మాత్రమే అంతటి స్థాయికి నడిపిస్తుందని, అందుచేతనే ఆయన చేసిన డిగ్రీలు ఆయన ఆలోచనలే అంబేద్కర్ కు ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చాయాన్నారు. ఆయన ఆలోచనలను ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ఆయన కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ భావితరాలకు యువకులు ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్త్రీలను ఉద్దేశించి మాట్లాడుతూ, మణుధర్మ శాస్త్రం ప్రకారం స్త్రీలు వంటింటికి మాత్రమే పరిమితం చేస్తూ, వారి హక్కులను హరించే కాలంలో వారికి మగ వారితో సమాన హక్కులు కలిపించడానికి హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టిన మహానుభావుడని ఇంకా చాలా అవకాశాలను కల్పించారని అటువంటి వ్యక్తిని జీవితంలో తమ ఇష్టం దైవం తో పాటు అంబేద్కర్ మహనీయుని స్మరించుకోవాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బద్దా యేసు, కాకర రాజారావు, తీట్ల శ్రీను, గెడ్డం శ్రీను, పొనుగుపాటి విద్యాసాగర్, వరసాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### ముక్త్యాల- మాదిపాడుల మధ్య బ్రిడ్జి నిర్మాణ పనులను పెద్దకూరపాడు ఎమ్మెల్యేతో కలిసి పరిశీలించిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే రాజగోపాల్



జగ్గయ్యపేట ఏప్రిల్ 14 మనం న్యూస్ ఎన్టీఆర్ జిల్లా ముక్త్యాల-మాదిపాడుల మధ్య నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ తో కలిసి పరిశీలించారు సోమవారం బ్రిడ్జి నిర్మాణ ప్రాంతానికి చేరిన ఇరువురు శాసనసభ్యులు అధికారులను బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు.కృష్ణా నదిపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఎమ్మెల్యే రాజగోపాల్ అధికారు లకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ జగ్గయ్యపేట నుంచి ముక్త్యాల మీదుగా సత్తెనపల్లి ల నుంచి గుంటూరు వెళ్ళేందుకు ముత్యాల వద్ద బ్రిడ్జి నిర్మాణానికై ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఈ బ్రిడ్జి నిర్మాణం అయితే జగ్గయ్యపేట నుంచి త్వరితగతిన గుంటూరు వెళ్ళేందుకు మార్గం సుగమం అవుతుందని దీనితోసమయం, ఖర్చు కూడా ఆదా అవుతుందని అన్నారు. ఇప్పుడు విజయవాడ మీద నుంచి తిరిగి వెళ్లడంతో కాలం వృధా అవుతోందని ఎమ్మెల్యే రాజగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువు దేశం నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం ప్రార్ధనలు

**భక్తిశ్రద్ధలతో మటలాదివారం - మాని కొమ్మల ఆదివారం**

**యేసు సేవ చేయుటకే ఈ లోకానికి వచ్చెను మార్కు 10:45**



మైలవరం ఏప్రిల్ 14 మనం న్యూస్: క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఈ మట్టల ఆదివారాన్ని ఘనముగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక శాంతినగర్ లోని ఆర్ సీఎం చర్చి ఫాదర్ కే అనిల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ, పాపములో జీవించుచు నశించిపోతున్న ప్రజలను సన్మార్గంలో నడిపించడానికి ఈ లోకానికి యేసు జన్మించి తన విధేయత సేవా రూపమును దాల్చి ప్రేమా సేవా కలిగిన రాజ్యముగా తీర్చిదిద్ది ఆ రాజ్యానికి తను రాజుగా ప్రకటించుకున్నారు అని చెప్పారు. అందువలన ఏసు సేవకుని రూపంలో సాధారణ వ్యక్తిత్వంతో యెరుషలేము పురవీధులలో గాడిదపై కూర్చొని సంచరిస్తూ ఉండగా, అక్కడ ఉన్న శిష్యులు జన సమూహముగా చేరిరి. అలాగే ఇక్కడ సంఘ సభ్యులు ఈనాడు కొబ్బరి మట్టలు, ఈత మట్టలు, చేత పట్టి శాంతినగర్ వీధులలో దావీదు కుమార హొసన్నా అంటూ నినాదాలతో భక్తి గీతాలు ఆలపిస్తూ ప్రదక్షిణలు చేశారు. ఈరోజు నుంచి పవిత్ర వారాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ జయరాజు, లిటిల్ ఫ్లవర్ కాన్వెంట్ సిస్టర్స్, ఉపదేశకులు, దీక్షాపరులు, మరియు దళ సభ్యులు, సంఘవిశ్వాసులు పాల్గొన్నారు.

## కవిశ్రేష్ట డా.బాలచందర్ కు శ్రీ శ్రీ కళావేదిక సత్కారం.



పెనుగొండ ఏప్రియల్ 14 మనం న్యూస్ : ఐ యస్ ఓ గుర్తింపు పొంది 32 ప్రపంచ రికార్డులు సాధించి అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన సాహిత్య సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆద్వర్యంలో 147వ శతాధిక జాతీయ కవి సమ్మేళనం అమలాపురం శ్రీ కళా గ్రాండ్ ఫంక్షన్ హాలులో సంస్థ సి ఈ ఓ కత్తిమండ సారధ్యంలో వైభవంగా జరిగింది పెనుగొండకు చెందిన ప్రముఖ కవి రచయిత ఆంధ్రోపన్యాసకులు డాక్టర్ బాలచందర్ సాదే పాల్గొని పికరాజమా అరుదెంచుమా అవనిలోని వింతలన్ని పరికించుమా అంటూ గేయ కవితను ఆలపించి వీక్షకులను పరవశింపజేశారు ముఖ్య అతిథులు అయితాబత్తుల ఆనందరావు రుద్రరాజు నానిరాజు నేషనల్ కన్వీనర్ కొల్లి రమావతి జాతీయ అధ్యక్షులు జి ఈశ్వరీభూషణం జాతీయ ప్రధాన కార్యదర్శి టి పార్ధసారథి సి ఈ ఓ కత్తిమండ ప్రతాప్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యవర్గం బివివి సత్యనారాయణ మాకే బాలార్జున నల్లా నరసింహమూర్తి తదితరులు సమాజాన్ని మేలుకొలిపే చక్కని గేయాన్ని పాడి సభను ఉత్తేజ పరచినందుకు బాలచందర్ ను అభినందిస్తూ శాలువా పూలమాల కిరీటం మెమొంటో ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సాదే సుమంత్ యస్ అవిన్ చంద్ యస్ మణీంద్రబాబు యస్ సతీష్ కుమార్ కారెం బాబూరావు ఈదా రామారావు యస్ వి కె పి కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.కలిదిండి రామచంద్రరాజు ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు బాలచందర్ కు అభినందనలు తెలియజేశారు.

### తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



మైలవరం ఏప్రిల్ 14 మనం న్యూస్:భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతిని కూటమి నాయుకులు తెలుగుయువత అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో వాడ వాడ లా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కటింగ్ చేసి మితాయి లు పంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు మన దేశం లౌకికవాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ప్రజల స్వేచ్ఛను రక్షించ గలుగుతుందంటే దానికి బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే ప్రధాన కారణమన్నారు. విద్య, జ్ఞానం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగినప్పుడే ప్రజాస్వామ్యం విరాజిలుతుంది అని బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే చెప్పారని పేర్కొన్నారు. అంబేద్కర్ చెప్పిన విధంగా అందరూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, తెలుగుయువత, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



మైలవరం ఏప్రిల్ 14 మనం న్యూస్:అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని యల్.బి.ఆర్.సి.ఇ ట్రస్టీ. యల్.హనిమిరెడ్డి తెలిపారు. రాజ్యాంగ సృష్టి కర్త, దళిత ఆశాజ్యోతి బి.ఆర్.అంబేద్కర్ 135 వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల యన్.యస్.యస్.యూనిట్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ వివక్ష లేని సమాజాన్ని సృష్టి%శీ%చేందుకు, శాంతియుతంగా, సామరస్యంగా వివిధ వర్గాల విభేదాలను పరిష్కరించి సమాజాన్ని కలిపి ఉంచేందుకు బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని నూతనంగా అందించారని, ఆయన పట్ల నిజమైన గౌరవం, భక్తి ఉంటె రాజ్యాంగాన్ని నిజాయితీగా అనుసరించాలని తద్వారా అందరికి సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రెసిడెంట్ జి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు రూపు మాపడానికి అంబేద్కర్ కృషి ప్రశంసనీయమని, చట్ట బద్ధ పాలన దిశగా ప్రజల్ని నడిపేందుకు అవినీతి రహిత న్యాయ వ్యవస్థ ను నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్ర పటానికి ప్రిన్సిపాల్ పూలమాల వేసారు. ఈ కార్యక్రమంలో యన్.యస్.యస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.శివహరిప్రసాద్, డీన్లు, వివిధ విభాగాధిపతులు పూలతో ఘనంగా నివాళులు అర్పించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

యు. కొత్తపల్లి ఏప్రిల్ 14( మనం న్యూస్) మండలంలో అంబేద్కర్135 వ జయంతి గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు అమీనాబాద్ లో జనసేన నాయకులు రావు అక్షయ్, సర్పంచ్ నక్క మణికంఠ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అలాగే కొత్తపల్లి గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సానా నాగు పూలమాలవేసి నివాళులర్పించారు పలు గ్రామాలలో నియోజకవర్గ జనసేన నాయకుడు సురక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు

## పాత్రికేయుని పరామర్శించిన ఎమ్మెల్యే దాట్ల



కాట్రేనికోన ఏప్రిల్ 14 మనం న్యూస్ కాట్రేనికోన మండల గోదావరి పత్రిక విలేకరి జగడం శ్రీనివాస్ ను ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) సోమవారం పరామర్శించారు.గత వారం రోజుల క్రితం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనివాస్ ను సోమవారం ఆయన స్వగృహంలో బుచ్చిబాబు పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, మత్స్యశాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వర రావు,,నడింపల్లి సుబ్బరాజు, దాట్ల పవన్,నాయకులు విత్తనాల బుజ్జి ,వాసంశెట్టి రాజేశ్వర రావు ,సత్తాల ప్రసాద్, రేవు రమేష్,మోకా అప్పాజీ, జగడం విజయ్ కుమార్,ఉరంకృష్ణ, సి.హెచ్.సుభాష్ తదితరులున్నారు

## నూతన కోఆర్డినేటర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఉచ్చిల రవి కుమార్





అమలాపురం ఏప్రిల్ 14 మనం న్యూస్ అమలాపురం పార్లమెంట్ నూతన సమన్వయకర్తగా నియమింపబడిన మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా నూతనంగా నియమింపబడిన మాజీ మంత్రి విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ లకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ జిల్లా సెక్రటరీ ఉచ్చిల రవి కుమార్ శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు.నూతన సమన్వయకర్తలు గా విశ్వరూప్, శ్రీకాంత్ లను నియమించిన వైసీపీ అధినేత మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కి ఉచ్చిల రవి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు

## వైభవంగా శ్రీ మావూరమ్మ అమ్మ ఉయ్యాల సేవ



పాలకొల్లు, ఏప్రిల్ 14,మనం ప్రతినిధి :స్థానిక పట్టణం లోని బంగారు వారి చెర్వు గట్టు ప్రాంతం లో వెంచేసియున్న శ్రీ మావూరమ్మ జాతరలో భాగం గా అమ్మవారికి ఉయ్యాల సేవ ను కర్నేన గౌరునాయుడు రోజారమణి దంపతులు ఘనంగా చేసారు.అమ్మవారికి మల్లెపూల పూజ, ఉయ్యాల సేవ తరతరాలు గా ఆనవాయితిగా వస్తున్న ఆచారాన్ని సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఆలయ అధ్యక్షుడు మతిగాని ఉమ, వి.శేషు, మరియు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

### పోలవరంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



పోలవరం ఏప్రిల్ 14(మనం న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 వ వేడుకలను పోలవరం మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.మండలంలో కమ్మరగూడెం,ఎడ్లగూడెం, పాత పట్టిసీమ,కొత్తపట్టిసిమ,గూటాల, ప్రగడపల్లి,కొత్త పైడిపాకలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. పార్టీలకతీతంగా అన్ని పార్టీల నాయకులు అంబేద్కర్ వేడుకలలో పాల్గొన్నారు.మండల కేంద్రంలో స్థానిక ఏటిగట్టు సెంటర్ వద్ద గల విగ్రహానికి రాష్ట్ర ట్రైకార్ సంస్థ చైర్మన్ బొరగం శ్రీనివాసు,మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి సొబ్బన మోహన్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ డాక్టర్.బి.ఆర్అంబేద్కర్ భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావని ఆయన సేవలను కొనియాడారు. ఏ పార్టీ అధికారంలోకి ప్రభుత్వంను ఏర్పాటు చేసిన రాజ్యాంగాన్ని అనుసరించి పరిపాలించాలన్నారు. అంబేద్కర్ లాంటి మహా మేధావి భారతదేశంలో పుట్టటం అదృష్టం అన్నారు. ఆ మహనీయుని అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో అసమానతలు పోగొట్టి, అందరికీ సమాన హక్కులను కల్పించడానికి అంబేద్కర్ శక్తి వంచన లేకుండా కృషి చేశారని అడ్వకేట్ సొబ్బన ఆనందరావు చెప్పారు. ఈ దేశం సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆశించారన్నారు.అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే మనం ఈరోజు స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం కలిగిందన్నారు. అనంతరం జయంతి జరిగిన అన్ని గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలను చేశారు.ఈ కార్యక్రమంలో పోలవరం ఎస్.ఐ. ఎస్.ఎస్.ఎస్. పవన్ కుమార్,ఎం.పి.పి.సుంకర వెంకటరెడ్డి, మాజీ ఎం.పి.పి. దండు వెంకట సత్యనారాయణరాజు, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు బుగ్గ మురళీకృష్ణ జనసేన సీనియర్ నాయకులు కొణతాల ప్రసాద్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని, సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్, పాస్టర్లు ఆకుమర్తి ఆకుమర్తి దేవిడ్ రాజ్, ఇమ్మానుయేల్, క్రిస్టోఫర్ జయరాజు, బచ్చల వెంకటరమణ కొరసిక నాగబాబు, ముళ్ళ అంజిబాబు, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ కోరసిక శీను, కవల సురేష్, కవల గంగాధర్, రాపాక వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ కార్యక్రమం



అమలాపురం ఏప్రిల్ 14 మనం న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి అర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ను ఈ సి ఐ ఎల్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం నందు జయంతి కార్యక్రమం ను ఘనంగా నిర్వహించినట్లు డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ సెక్రటరీ ఉచ్చిల రవి కుమార్ తెలిపారు అంబేద్కర్ విగ్రహం కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో బిల్డర్ విజయ్ కుమార్, బడుగు యాకోబు, ఉచ్చిల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు. నాగారం లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమం లో పాల్గొన్నట్లు అయన తెలిపారు

## ముక్త్యాల- మాదిపాడుల మధ్య బ్రిడ్జి నిర్మాణ పనులను పెద్దకూరపాడు ఎమ్మెల్యేతో కలిసి పరిశీలించిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే రాజగోపాల్



జగ్గయ్యపేట ఏప్రిల్ 14 మనం న్యూస్ ఎన్టీఆర్ జిల్లా ముక్త్యాల-మాదిపాడుల మధ్య నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ తో కలిసి పరిశీలించారు సోమవారం బ్రిడ్జి నిర్మాణ ప్రాంతానికి చేరిన ఇరువురు శాసనసభ్యులు అధికారులను బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు.కృష్ణా నదిపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఎమ్మెల్యే రాజగోపాల్ అధికారు లకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ జగ్గయ్యపేట నుంచి ముక్త్యాల మీదుగా సత్తెనపల్లి ల నుంచి గుంటూరు వెళ్ళేందుకు ముత్యాల వద్ద బ్రిడ్జి నిర్మాణానికై ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఈ బ్రిడ్జి నిర్మాణం అయితే జగ్గయ్యపేట నుంచి త్వరితగతిన గుంటూరు వెళ్ళేందుకు మార్గం సుగమం అవుతుందని దీనితోసమయం, ఖర్చు కూడా ఆదా అవుతుందని అన్నారు. ఇప్పుడు విజయవాడ మీద నుంచి తిరిగి వెళ్లడంతో కాలం వృధా అవుతోందని ఎమ్మెల్యే రాజగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువు దేశం నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో చెట్టు కూలిన ప్రాంతాన్ని పరిశీలించిన సామినేని ఉదయభాను





జగ్గయ్యపేట ఏప్రియల్ 14 మనం న్యూస్ జగ్గయ్యపేట పట్టణంలో సత్యనారాయణపురం సాయి కృప థియేటర్ వద్ద తీవ్రంగా వీచిన గాలులకు కూలిన చెట్టు ప్రాంతాన్ని జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను సోమవారం సాయంత్రం పరిశీలించారు. చెట్టు కూలి రోడ్డుకు అడ్డంగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంతవాసులు సామినేని దృష్టికి తీసుకురాగా ఆయన మున్సిపల్ అధికారుల తో ఫోన్లో మాట్లాడి కూలిన చెట్టును త్వరితగతిన తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు కొలగాని రాము తదితర జనసేన నేతలు పాల్గొన్నారు. చిల్లకల్లు లో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన సామినేని జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను సోమవారం ప్రారంభించారు. చిల్లకల్లు గ్ర%ా

## ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి

యు. కొత్తపల్లి ఏప్రిల్ 14(మనం న్యూస్) మూలపేటలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో యువకుడు మృతి చెందినట్లు కొత్తపల్లి పోలీసులు సోమవారం తెలిపారు వారు తెలిపిన వివరాలు అనకాపల్లి జిల్లా రావికాతం మండలానికి చెందిన పెద్ది దుర్గాప్రసాద్ (25) మూలపేట లో ఉన్న సంధ్య ఆక్వా కంపెనీలో పనిచేస్తున్నాడని ఆదివారం రాత్రి భోంచేసేందుకు వెళ్తున్న సమయంలో మూలపేట వై జంక్షన్ వచ్చేసరికి ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో దుర్గాప్రసాద్ మృతి చెందినట్లు తెలిపారు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు

## యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి

### ప్రభుత్వ విప్ దాట్ల



కాట్రేనికోన పంచాయతీ పరిధిలో గల బూలవారి పేట గ్రామంలో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వారి 134వ జయంతి కార్యక్రమం జనసేనపార్టీ మండల అధ్యక్షులు మోకా బాలప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముమ్మిడివరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసారు. అంబేద్కర్ విగ్రహం కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు అంబేద్కర్ గొప్పతనాన్ని తెలియజేసారు, యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదవాలని తెలిపారు. కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, తెలుగుదేశం మండల అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు ,దాట్ల పవన్, ఉప్పుడి సర్పంచ్ రంబాల రమేష్ , నీటి సంఘం అధ్యక్షులు వాసంశెట్టి రాజేశ్వరరావు ,సొసైటీ మాజీ అధ్యక్షులు శీలం సూర్యనారాయణ,మోకా అప్పాజీ, పులుగు యేసురత్నం బీమాల సూర్య నాయుడు, మాదే యోగేశ్వరి, ఓగూరి భాగ్యశ్రీ ,గిడ్డి రత్నశ్రీ బూల వారి పేట గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి.



పోడూరు, ఏప్రిల్ 14,మనం న్యూస్. అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ చెట్టిబత్తుల సువర్ణరాజు, మాలమహానాడు మండల గౌరవ అధ్యక్షులు బుడితి భీమారావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండల కార్యాలయం ప్రాంగణలోసోమవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ అయన అడుగుజాడలలో నడచి ఆశయ సాధనకై కృషి చేయాలన్నారు. ఒక పేద దళిత కుటుంబంలో పుట్టి దేశ రాజ్యాంగాన్ని రచించే స్థాయికి ఎదిగిన అంబేద్కర్ జీవితం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందా న్నారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడమే కాకుండా వారిజీవితాలనుంచి స్ఫూర్తి పొందాలన్నారు. దేశంలోని ప్రతీపౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నాడంటేఅది అంబేద్కర్ రచించినరాజ్యాంగ ఫలమేనన్నారు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం నేతలు కాకర వెంకటేశ్వర్లు, పిల్లి ప్రసాద్, మోడీ మోజేష్, మాలమహానాడు నాయకులు గొట్టుముక్కల ఏసురత్నం, తరపట్ల మోహనరావు, సరెళ్ల వెంకటేశ్వరావు, మాండ్రు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలు నిర్వహణ




కాట్రేనికోన ఏప్రిల్ 14 మనం న్యూస్ . అంబేద్కర్ జయంతి కార్యక్రమం ను కాట్రేనికోన, గెద్దనపల్లి పంచాయతీ ల యందు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు అనంతరం సర్పంచ్ లు గంటి వెంకట సుధాకర్, దంతులూరి సీతా రామ కృష్ణం రాజు అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. గెద్దనపల్లి లో నిర్వహించిన గ్రామ సభకు డిప్యూటీ ఎంపీడీఓ బి మమత ముఖ్య అతిధిగా విచ్చేసారు, కాట్రేనికోన పంచాయతీ గ్రామ సభకు ఎంపీడీఓ ఎస్ వి చలం, డిప్యూటీ ఎంపీడీఓ బి మమత హాజరయ్యారు.. గ్రామ సభ అవశ్యకతను తెలియజేసారు. ప్రజలు గ్రామ సభలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ తెలిపారు. సచివాలయం సిబ్బంది భాద్యతగా పనిచేయాలని, సూచించారు కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు ఎం టీ వి వర్మ, జే వి వి సత్యనారాయణ, నీటి సంఘం డైరెక్టర్ పి రంగ రాజు, గోడి వెంకట్రావు, వి శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## కోట్లాదిమంది భారతీయుల ఆశాజ్యోతి అంబేద్కర్

### జనసేన నాయకులు కోటం లక్ష్మణరావు



పోలవరం,ఏప్రిల్ 14 (మనం న్యూస్): మండలంలో జిల్లేళ్ళగూడెం పంచాయతీ గ్రామ సచివాలయంలో కార్యదర్శి యం.చంటి అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన నాయకులు కోటం లక్ష్మణరావు మాట్లాడుతూ అంబేద్కర్ మహారాష్ట్ర రాష్ట్రంలోని రత్నగిరి జిల్లాలో అనువాడ అనే గ్రామానికి చెందిన రాంజీ మలోజి సాక్వాల్ భీమాబాయ్ అను వారికి ఏప్రిల్ 14 -1891జన్మించిన 14వ సంతానం అని,అంబేద్కర్ మహార్ కులంకు చెందినవాడని చిన్ననాటి నుండే కులవివక్షతకు గురయ్యారని, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఆయన ఎంతో కృషి చేశారని,అనేక సంస్కృతులు,భాషలు, విభిన్న ఆచారాలు గల భారతదేశం మునుముందు ప్రజాస్వామ్య బద్దంగా ఉండాలనే దూర దృష్టితో ఆయన రచించిన రాజ్యాంగమే కారణమని అన్నారు. అంబేద్కర్ ఒక కులానికో ఒక ప్రాంతానికో నాయకుడు కాదని కోట్లది మంది భారతీయులందరికీ ఆయన నాయకుడని, ఆయన అసమాన విద్యావంతుడు, దళిత చైతన్యమూర్తి, రాజనీతి కోవిదుడు, న్యాయశాస్త్ర దిట్ట, పరిపాలన దక్షకుడు, రచన దురంధరుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశాకిరణం, కోట్లాది మంది భారతీయుల ఆశ కిరణం అని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయనను స్ఫూర్తిదాయకంగా తీసుకొని సమాజంలో ఉన్న అసమానతలను తొలగించాలని కోరారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, పీసా కమిటీ సభ్యులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు కోటం బాబురావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు





జనసేన గ్రామ అధ్యక్షులు బొక్క గణపతి.

పోడూరు ఏప్రియల్ 14 మనం న్యూస్ : ప్రపంచ మేధావి, భారతరత్న,భారత దేశ రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ ఒక్క కులానికో, వర్గానికో చెందిన వ్యక్తి కాదని అంబేద్కర్ అందరివాడు అని పోడూరు జనసేన గ్రామ అధ్యక్షులు బొక్క గణపతి తెలియజేశారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పోడూరు గ్రామ పెద్దపేటలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో గ్రామ సర్పంచ్ చెట్టు బత్తుల సువర్ణ రాజు, ఉప సర్పంచ్ శిలబోయిన జయరామకృష్ణ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చేకూరి సూరిబాబు, టిడిపి నాయకులు రుద్రరాజు వరహాల రాజు, రుద్రరాజు రవిరాజు, రుద్రరాజు రమేష్ రాజు, బొంతు కాశి, బండి సత్యనారాయణ, జనసేన మండల ఉపాధ్యక్షులు తోలేటి వేణు, హై స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ పాట్నాల నాగేశ్వరరావు, కడలి మహేంద్ర, బిజెపి నాయకులు జవ్వాది నానాజీ, తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అంబేద్కర్ బాటలో అందరూ పయనించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ చెట్టు బత్తుల సువర్ణ రాజు మాట్లాడుతూఅంబేద్కర్ ఆశయాలను కొనసాగించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగ సృష్టి కర్త, దళిత ఆశాజ్యోతి బి.ఆర్.అంబేద్కర్ 134వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివక్ష లేని సమాజాన్ని సృష్టి%శీ%చేందుకు, శాంతియుతంగా, సామరస్యంగా వివిధ వర్గాల విభేదాలను పరిష్కరించి సమాజాన్ని కలిపి ఉంచేందుకు బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని నూతనంగా అందించారని, ఆయన పట్ల నిజమైన గౌరవం, భక్తి ఉంటె రాజ్యాంగాన్ని నిజాయితీగా అనుసరించాలని తద్వారా అందరికి సమన్యాయం జరుగుతుందని తెలిపారు. తదనంతరం టిడిపి సీనియర్ నాయకులు రుద్రరాజు వరహాల రాజు మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు రూపు మాపడానికి అంబేద్కర్ కృషి ప్రశంసనీయమని, చట్ట బద్ధ పాలన దిశగా ప్రజల్ని నడిపేందుకు అవినీతి రహిత న్యాయ వ్యవస్థ ను నిర్మించుకోవాలన్నారు. అలాగే గ్రామంలో అన్ని పేటల కంటే పెద్ద పేటలో చిన్న అంబేద్కర్ విగ్రహం మాత్రమే ఉందని, చిన్న పేటల్లో పెద్ద పెద్ద విగ్రహాలు ఉన్నాయని త్వరలోనే పెద్ద పేటలో కూడా అంబేద్కర్ పెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా బీఎస్పీ నేత ఇంజేటి ధర్మేంద్ర మాట్లాడుతూ దళిత జాతి ముద్దుబిడ్డలు ఉన్నత చదువులు చదివి అంబేద్కర్ ఆశయాలు సాధనకై కృషి చేయాలని మద్యానికి బానిసలుగా కాకుండా అంబేద్కర్ వారసులుగా ఎదగాలని పెద్ద పేటలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తన వంతు ఆర్థిక సహాయం చేస్తానని అన్నారు. ఇదే కార్యక్రమంలో భాగంగా పోడూరు గ్రామ టిడిపి మైనారిటీ అధ్యక్షుడు బావాజీ సాయంత్రం కాల సమయంలో పోడూరు పెద్దపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులను అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు గంటా నాగరాజు,పుచ్చకాయల వసంత కుమార్, గంటా లాల్ బాబు, కాకర వెంకటేశ్వరరావు, గెడ్డం రుక్మా, పుచ్చకాయల ప్రసాద్, మరపట్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు





విజయవాడ ఏప్రిల్ 14 మనం బ్యూరో సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం తో రాజ్యాంగం రూపొందించడం ద్వారా మానవ జాతి గర్వించ తగ్గ మహా నాయకుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఆయన రూపొందించిన రాజ్యాంగం అణగారిన వర్గాల ప్రజల జీవితాలలో వెలుగులు నింపాయని పేదల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే అన్నారు భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి ని పురస్కరించుకుని సోమవారం రవాణా శాఖ కార్యాలయంలో గల డా. బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి కాంతిలాల్ దండే పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రవాణా శాఖ ఎస్సీ ఎస్టీ అధికారులు సంఘం ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జాతి గర్వించతగ్గ మహనీయుడు డా. బాబా సాహేబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన చట్టాలు సూత్రాలు బడుగు, బలహీన, పేద, నిరుపేద వర్గాల ఉన్నతి స్థితికి చేరుకునేనెందుకు దోహద పడ్డాయి అన్నారు. భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గొప్ప సామాజికవేత్తే కాకుండా ఆర్థికవేత్తగా, న్యాయనిపుణుడిగా దేశానికి సేవలందించారని కొనియాడారు. అదనపు కమిషనర్ రమ్యశ్రీ మాట్లాడుతూ పేదరికం నిర్మూలన చదువుతోనే సాధ్యమవుతుందని యావత్తు ప్రపంచానికి అంబేద్కర్ చాటి చెప్పి ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.

### ఏపీ రవాణా శాఖ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షకార్యదర్శులుగా రామ్‌కుమార్, ప్రవీణ్

### విజయవాడ

ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా జె.రామ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.ప్రవీణ్ ఎన్నికయ్యారు. విజయవాడ ఎంజీ రోడ్డులోని ఎన్టీఆర్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో సంఘ ఎన్నికలు సోమవారం జరిగాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ సి.రాజశేఖర్, సహాక ఎన్నికల అధికారులుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ సీనియర్ ఇనస్ట్రక్టర్ సి.హెచ్.మధుసూదనరావు, సహకార శాఖ సీనియర్ ఇనస్పెక్టర్ ఎస్.సునీల్‌కుమార్ వ్యవహరించారు. సంఘ కోశాధికారిగా జె. ఆశా దేవి, అసోసియేట్ అధ్యక్షులుగా జి.ఎస్. ఎల్ .వి. మంగాదేవి, సర్ధార్ మనోహర్‌రాజ్, పి. రమేష్‌బాబు, ఉపాధ్యక్షులుగా కె.వెంకటలక్ష్మీ, బి.గోపీనాయక్, కె.సువర్ణకుమారి, పి.మంజుల, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బి.చంద్రశేఖర్, కె.శివప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా పి.వెంకటరెడ్డి, కె.జయప్రకాష్, ఎ.వి.ఎన్.నరసింహులు, ప్రతాప్, వి.విజయసారధి ని సభ్యులు ఎన్నుకున్నారు. మూడేళ్ల పాటు వీరు పదవి లో కొనసాగుతారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ జాయింట్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వరరావు, డెప్యూటీ కమిషనర్‌లు జి.సి.రాజారత్నం, ఇ.మీరాప్రసాద్, ఎం.పురేంద్ర, ఎన్టీఆర్ జిల్లా డీటీసీ ఎ.మోహన్, టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యదర్శి జగదీష్, ఏపీ రవాణా శాఖ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షకార్యదర్శులు ఆర్.సురేష్(డీటీవో, రాజమండ్రి), డి.ఎస్.ఎస్.నాయక్(ఎంవీఐ, తాడేపల్లిగూడెం), పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు కె.వి.సుబ్బారావు, జె.రాజారావు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ శిల్పి కి ఘన నివాళి




అమలాపురం ఏప్రిల్ 14 మనం ప్రతినిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాదు.. ఒక భావజాలమని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్ నందు గోదావరి భవన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా కలెక్టరేట్ ప్రాంగణంలో ఇతర అధికారులతో కలిసి అంబేద్కర్ , మహాత్మా గాంధీ విగ్రహాలకు కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోదావరి భవన్ లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. అంబేద్కర్ శక్తివంతులకు వ్యతిరేకంగా ధైర్యంగా స్వరం వినిపించిన సంఘసంస్కర్త అన్నారు. ప్రజలు, ముఖ్యంగా యువత, ఆలోచన లేకుండా ఎవరిని అనుసరించకుండా ఆలోచించి పరిశీలించి సత్యాన్ని తెలుసుకొని నిర్ణయం తీసుకోవడం అంబేద్కర్ గారి జీవితం నుంచి నేర్చుకోవాలన్నారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా ఆయన జీవితాన్ని అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. అంబేద్కర్ పాశ్చాత్య దేశాల రాజ్యాంగాలను సవివరంగా అధ్యయనం చేసి భారతదేశ ప్రత్యేకతలకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేసి మన దేశం లోని సామాజిక, ఆర్థిక పరిస్థితులకు అణువుగా రూపొందించారని కలెక్టర్ గుర్తు చేశారు. దేశంలో ఎలక్షన్లు ఎలా నిర్వహించాలి..? న్యాయవ్యవస్థ, శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలు దేశానికి ఎలా మేలు చేయగలవు అనే అంశాలలో విస్తృతంగా పరిశోధనలు చేసి రాజ్యాంగంలో రూపొందించడానికి మార్గదర్శకత్వం వహించారన్నారు. అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాదని ఆయన ఒక భావజాలం అని కలెక్టర్ తెలిపారు. ఆయన చూపిన సమానత్వం, విద్య, స్వీయ గౌరవ మార్గం ఈరోజు ప్రతి భారతీయుడు జీవితంలో మార్గదర్శకంగా నిలుస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. అంబేద్కర్ ముందు చూపుతో రాజ్యాంగంలో పొందుపరచిన రిజర్వేషన్ల మూలంగా సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్య ,ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కల్పించడం జరిగి కోట్లాదిమంది జీవితాలలో వెలుగును నింపగలిగామన్నారు. అంబేద్కర్ ఒక జాతికి మాత్రమే నాయకుడు కాదని.. జాతీయ నాయకుడని కలెక్టర్ పునరుద్ఘాటించారు.

### జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి మాట్లాడుతూ..

అంబేద్కర్ జీవితం ఒక వ్యక్తిగత గాధ మాత్రమే కాదని కోట్లాదిమంది శోషితుల ఆశ, నమ్మకం, మార్గదర్శనమని ..అణగారిన వర్గాల పక్షాన నిలుచున్న మహోన్నతమైన వ్యక్తిని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. అంబేద్కర్ సేవలు కేవలం రాజ్యాంగ రూపకల్పన వరకే పరిమితం అవ్వలేదని.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటలో 1934 లో హిల్టన్ యంగ్ కమిషన్లో ఆయన ఇచ్చిన ఆర్థిక సిఫారసులు కీలక పాత్ర వహించాయన్నారు. ప్లానింగ్ కమిషన్ ఏర్పాటుకు ముందు నుంచే ఆర్థిక ప్రణాళికలపై తన సుదీర్ఘ దృష్టితో దేశానికి దారి దీపంగా నిలిచారన్నారు. దేశ పార్లమెంటులో మహిళల హక్కుల కోసం హిందూ కోడ్ బిల్ ను ప్రవేశపెట్టారన్నారు. హిందూ కోడ్ బిల్ద్ ద్వారా వివాహ, వారసత్వం, స్వతంత్ర జీవన హక్కుల్లో సమానత్వాన్ని చట్టబద్ధం చేయడంలో ఆయన చూపిన మార్గం ఈనాటికి ప్రాధాన్యత కోల్పోలేదు అన్నారు. అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యధికంగా చదువుకున్న భారతీయుల్లో ఒకరని.. కొలంబియా యూనివర్సిటీ లో పీహెచ్డీ చేసారని గుర్తు చేశారు. విద్యే శక్తి, విద్యే విముక్తి అనే ఆయన చెప్పిన మాటలు యువతకు మార్గదర్శకం కావాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బివిఎన్ఎల్ రాజకుమారి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జ్యోతిలక్ష్మి దేవి, జంగా బాబురావు, భీమ్రావు, దగ్గుపట్ల రవిబాబు, దళిత సంఘాల నాయకులు, జిల్లా అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

- ఇబ్బందులకు గురి చేసినట్లు ఫిర్యాదు వస్తే బ్లాక్ లిస్ట్ లో పెడతాం....
- దళారీ వ్యవస్థను సహించేది లేదు...
- ధాన్యం అన్లోడింగ్ లో మిల్లుల వద్ద కాలయాపన తగదు....
- మంత్రి నాదెండ్ల మనోహర్

# ధాన్యం కొనుగోళ్లలో....
## మిల్లర్లు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలి





విజయవాడ ఏప్రిల్ 14 మనం బ్యూరో ధాన్యం కొనుగోళ్ళలో మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గొల్లపూడి, రాయనపాడు, పైదురుపాడు లలో కొనుగోలు కేంద్రాల పరిశీలన, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం నగరంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లాలోని రైస్ మిల్లర్లతో ధాన్యం కొనుగోళ్లపై మంత్రి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏ రైతు ఇబ్బంది పడకూడదని వారిని ఆదుకోవాలి అన్నారు. క్షేత్రస్థాయిలో రైతుల నుండి మిల్లర్లపై అనేక ఆరోపణలు వస్తున్నాయని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. మిల్లర్ల విషయంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తున్నప్పటికీ కొనుగోల విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయటం సహించరానిదన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం చెల్లించవలసిన 400 కోట్ల రూపాయల బకాయిలను మిల్లర్లకు చెల్లించామని గుర్తు చేశారు. తేమశాతం, నూకలు సాకు చూపి రైతులను ఇబ్బందులకు గురి చేయరాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ధాన్యం కొనుగోళ్లపై ప్రతిరోజు సమీక్షిస్తూ ఏ రైతు ఇబ్బంది పడకూడదని ఆదేశిస్తున్నారన్నారు. ఇప్పటికైనా మిల్లర్లు పద్ధతి మార్చుకొని ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలన్నారు. దళారీ వ్యవస్థను సహించేది లేదని అన్నారు. ధాన్యం అన్లోడ్ విషయంలో కాలయాపన చేయటం రైతును ఇబ్బంది పెట్టడమేనని 24 గంటల్లో మార్పు రావాలన్నారు. పంట దిగుబడి విషయంలో రైతు సంతోషంగా ఉన్నాడని, కొనుగోలు జరిగిన 24 గంటల్లో నగదు రైతు ఖాతాలకు జమ అవుతున్నప్పటికీ, మిల్లర్ల విషయంలో రైతు అసంతృప్తిని అర్థం చేసుకొని పూర్తి సహకారం అందించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీ శ మాట్లాడుతూ బుడమేరు వరదతో కొంత ఇబ్బంది జరిగినప్పటికీ రబీ లో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి జరగటం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జిల్లా యంత్రాంగం తరపున మిల్లర్లకు పూర్తి సహకారం అందిస్తున్నప్పటికీ రైతులను ఇబ్బంది పెట్టడం దురదృష్టకరమన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేసిన, దళారీ వ్యవస్థను ప్రోత్సహించిన సంబంధిత మిల్లర్లను బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. వ్యవస్థలో భాగస్వామ్యులైన మిల్లర్లు ధాన్యం కొనుగోలులో రైతులకు పూర్తి సహకారం అందించి వారిలో సంతృప్తి స్థాయిని పెంచాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.సమావేశంలో విజయవాడ ఆర్డీఓ కావూరి చైతన్య, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఎం. శ్రీనివాస్,జిల్లాలోని రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి న్యాయం చేసేందుకే కుటుంబ సాధికార సారథి లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.





జగ్గంపేట ఏప్రిల్ 14: టిడిపిలో కుటుంబ సాధికార సారథుల పేరిట కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెల్లడించారు. జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట మండల కుటుంబ సాధికాక సారథుల నియామకలను నియమించేందుకు జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రతి 60 కుటుంబాలకు ఈ సాధికార సారథి ఇన్చార్జ్?లుగా ఒక పురుషుడు, ఒక స్త్రీ మూర్తి వ్యవహరిస్తారన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించేలా ఈ సారథులు పని చేస్తారని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతి కుటుంబానికి సంక్షేమం అభివృద్ధి చేరాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారని దీనికి అనుకూలంగా పక్కా వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇకపై పార్టీలో ఉన్న సెక్షన్ ఇంచార్జ్?లు అందరినీ కుటుంబ సాధికార సారథులుగా పిలుస్తామని తెలిపారు. సాధికార సారథులుగా పురుషులతో సమానంగా మహిళలతూ సమ ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారథి విభాగం ఉంటుందన్నారు. ప్రతి కుటుంబానికి న్యాయం చేసేందుకు ఈ విభాగం పని చేస్తుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, పైడిపాల సూరిబాబు, బస్వా చినబాబు, ముంద్రు ఎర్రబాబు, రేఖ బుల్లి రాజు, సర్వసిద్ధి లక్ష్మణరావు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, వేములకొండ జోగారావు, పొట్రు కృష్ణ, వల్లెపు అన్నవరం, ముత్యాల సత్యనారాయణ, కోడూరి సత్యనారాయణ, జగ్గంపేట మండలంలోని అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## అధునాతన సౌకర్యాలతో హనుమాన్ జంక్షన్ లో మెడివ్యాలి నేడు ప్రారంభం



హనుమాన్ జంక్షన్: ఏప్రిల్ 14 మనం న్యూస్హనుమాన్ జంక్షన్ బైపాస్ ప్రక్కన నూతనంగా నిర్మించిన మెడివ్యాలి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను మంగళవారం సాయంత్రం రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభిస్తారని మెడివ్యాలీ చైర్మన్ పంచకర్ల వరప్రసాద్ సోమవారం సాయంత్రం జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎం పి బాలశౌరి, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ బాలాజీ, జిల్లా ఎస్పి గంగాధర్, ప్రముఖ డాక్టర్ దుట్టా రామచంద్రరావు తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. అధునాతన సాంకేతిక సౌకర్యాలతో గ్రామీణ ప్రాంతమైన హనుమాన్ జంక్షన్ లో ఈ హాస్పిటల్ నిర్మించటానికి మేమంతా ఇక్కడ జన్మించి పెరిగాయని అందుకే ఇక్కడ హాస్పటల్ పెట్టటానికి ముఖ్య కారణమని అన్నారు. 5 గురు ఒకే కుటుంబ సభ్యుల కలసి ఈ హాస్పటల్ పెట్టాలని నిర్ణయం తీసుకున్నామని చైర్మన్ అన్నారు. ఈ హాస్పటల్లో 24 గంటలు డాక్టర్స్ అందుబాటులో ఉంటాయని అన్నారు. అధునాతనమైన బయో కెమిస్ట్రీ లాబ్ సౌకర్యం ఉందన్నారు. జనరల్ మెడికల్ తో పాటు ఆర్థోపెడిక్, గైనకాలజి, కార్డియాలజీ, న్యూరాలజీ తదితర అన్ని రకాలకు చెందిన ప్రముఖ డాక్టర్ లు ఈ హాస్పటల్లో ఉంటారని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో ఇంకా మెడివ్యాలి డైరెక్టర్లు పంచకర్ల రమేష్ చక్రవర్తి, డాక్టర్ పంచకర్ల సుధ, పోలిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బి జె పి ఆధ్వర్యంలో బాపులపాడు పారిశుధ్య కార్మికులకు సన్మానాలు



హనుమాన్ జంక్షన్ : ఏప్రిల్ 14 మనం న్యూస్కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం,హనుమాన్ జంక్షన్ బీజేపీ కృష్ణా జిల్లా కార్యదర్శి సింగవరపు భాస్కర్ గణేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బిర్ అంబేడ్కర్ 135 వ జయంతి పురస్కరించుకుని బాపులుపాడు గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల్ని(40 మంది) సాళువ,పండ్లు,పులమలతో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు తోట మురళి, బీజేపీ కృష్ణా జిల్లా యువమోర్చ ప్రధాన కార్యదర్శి యిర్రింకి నాగ శ్రీనివాస్ నాయుడు, జనసేన గన్నవరం నియోజకవర్గం ఇంచార్జి చలమలశెట్టి రమేష్ బాబు, బాపులపాడు గ్రామ సర్పంచ్ సరిపల్లి కమలబాయి, బీజేపీ బాపులుపాడు మండల అధ్యక్షులు కెల్లా చింతరావు, బాపులుపాడు జనసేన మండల అధ్యక్షులు వడ్డీ నాగేశ్వరరావు, బీజేపీ పూర్వ మండల అధ్యక్షులు నలగామరాజు మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం.

నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.



జగ్గంపేట ఏప్రిల్ 14: మనంన్యూస్. జగ్గంపేట. స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు గండేపల్లి మండలం నీలాద్రి రావు పేటకు చెందిన టిడిపి నాయకులు కందుల జెమిని, చిట్యాల బాబ్జి వారిద్దరి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను టీటీడీ పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత మూడు సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జగ్గంపేట అన్న క్యాంటీన్ టెండర్లు గెలవడం జరిగిందని జగ్గంపేటలో ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణి బాబు, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, దాపర్తి సీతారామయ్య,చిట్యాల అప్పారావు, పరిమి సత్తిబాబు, నేదురి ఉపేంద్రరావు , నే దూరి త్రిమూర్తులు,తంగెళ్ల అప్పారావు, నక్క కృష్ణ, జల్తారపు శ్రీను, దానాద్రి ఏసుబాబు, నక్క అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లి లో ఘనంగా అంబేద్కర్ జయంతివేడుకలు జరిపిన బొప్పన సుందర రామయ్య



ముదినేపల్లి ఏప్రిల్ 14 మనం న్యూస్, ములకలపల్లి పంచాయతీ పరిధి వివిధ ప్రాంతాలలో వివిధ ప్రభుత్వలయాలుకార్యాలయాలు వివిధ ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో ఘనంగా అధికారులుప్రముఖులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత వైభవపితంగా నిర్వహించారు దీనిలో భాగంగా ములకలపల్లి పంచాయతీ కార్యాలయం ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ గంట నాగేశ్వరరావు మరియు సుందర రామయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు అలాగే అధికార ప్రతిపక్ష నేతలు సైతం అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల అర్పించి జోహార్లు అర్పించారు ఈ కార్యక్రమాలలో పలువురు అధికారులు అధికార ప్రతిపక్ష నేతలు కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ 134 జయంతి వేడుకలు అంబరాన్ని అంటే విధంగా జరుపుకున్నారు,

## ఘనంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమం



అమలాపురం ఏప్రిల్ 14 మనం న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి అర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ను ఈ సి ఐ ఎల్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం నందు జయంతి కార్యక్రమం ను ఘనంగా నిర్వహించినట్లు డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ సెక్రటరీ ఉచ్చిల రవి కుమార్ తెలిపారు అంబేద్కర్ విగ్రహం కు పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమం లో బిల్డర్ విజయ్ కుమార్, బడుగు యాకోబు, ఉచ్చిల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు. నాగారం లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమం లో పాల్గొన్నట్లు అయన తెలిపారు

## అంబేద్కర్ ను యువత ఆదర్శం గా తీసుకోవాలి

అంగాడి రేవతి



అమలాపురం ఏప్రిల్ 14 మనం ప్రతినిధి : ఏప్రిల్ 14 భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నవభారత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అంగాడి రేవతి శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు అనగారిన, మహిళల హక్కుల కోసం, స్వేచ్ఛ సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని ఆమె పేర్కొన్నారు. అందరికి ఓటు హక్కు కోసం అయన చేసిన కృషి ద్వారా నేడు సమాజంలో విద్య, రాజకీయాలలో సమాన అవకాశాలు పొందడానికి ఆయన రాసిన రాజ్యాంగం ద్వారా అవకాశం కలుగుతుందన్నారు. విద్య ద్వారా నే సమాజం లో మార్పు వస్తుందని ఆయన బలంగా విశ్వసించారని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని ఏ మాత్రం లెక్క చేయకుండా వాటిని అధిగమించి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందార ని , నేటి తరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని విద్యలో రాణిస్తూ అభివృద్ధి చెందాలని ఆమె పిలుపు నిచ్చారు.అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు పండుగ వాతావరణం లో నిర్వహిస్తూ అయన కు ఘనంగా నివాళులు అర్పిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ భావ జాలాన్ని నేటి తరం యువత అలవర్చుకోవాలని, కోరారు

## ఘనంగా నిర్వహించిన డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ 134 వ జయంతి



వేలేరుపాడు. ఎప్రిల్ 14(మనం న్యూస్)డాక్టర్ బి ఆర్, అంబేత్కర్ 134, వ జయంతి సందర్భంగా వెలేరుపాడు ప్రధాన కూడలి లోని ఆటో స్టాండ్ సెంటర్ లో గల అంబేత్కర్ విగ్రహానికి జనసేన ప్రధాన కార్యదర్శి మేచినేని. సంజయ్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఓలేటి, నాగదుర్గ అనిల్ (బాలకృష్ణ )ఇరువురు కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ అంబేత్కర్ రాజ్యాంగ ము వలన దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా మారారని, ముఖ్యంగా అణగారిన వర్గాలకు ఉన్నత స్థాయి రాజ్యాంగా ద్వారా కల్పించారని కొనియాడారు, అన్నీ వర్గాలకు సమానంగా చట్టాన్ని మలిచారని గుర్తు చేశారు, బీజేపీ మండల అధ్యక్షులు ఓలేటి నాగదుర్గ అనిల్ (బాలకృష్ణ), మాట్లాడుతూ అంబేత్కర్ వ్యక్తి కాదు ఒక శక్తి అని, ఈరోజు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నాం అంటే ఆ ఘనత అంబేత్కర్ దే అని అన్నారు, రాజ్యాంగంలో పొందు పరచిన హక్కులు సామాన్య జనాలకు ఒక ఆయుధం లాంటివని, రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని ఆ మహనీయుడు కోరిక అని,అణగారిన బ్రతుకుల్లో వెలుగులు నింపిన మహానుభావుడు డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ అని కొనియాడారు, అంబేద్కర్ కి బీజేపీ ప్రభుత్వం భారత రత్న ఇచ్చి అత్యంత గౌరవంఇచ్చిందన్నారు, ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సారె, బాబ్జి, ఆటో యూనియన్ అధ్యక్షులు కురిమెళ్ల, శ్రీను, అంజి బాబు, ప్రసాద్ నాయుడు, రమేష్, ముత్తు, జనసేన ప్రధాన కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు భాను ప్రకాష్, శివరామ్ ప్రసాద్, చంటి, సాయి, వెంకట్, వంశీ, వీరాస్వామి,శ్రీని వాస్, వెంకీ, రవీంద్ర రెడ్డి, ప్రవీణ్, పండు,తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళా సర్పంచ్ కమలాబాయ్ కి అండగా మేముంటాం

చలమలశెట్టి రమేష్ బాబు




హనుమాన్ జంక్షన్: ఏప్రిల్ 14. మనం న్యూస్బాపులపాడు గ్రామ పంచాయతీ దళిత మహిళా సర్పంచ్ కి అన్యాయం జరిగింది. చూస్తూ ఊరుకోను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు బాపులపాడు గ్రామపంచాయతీ లో అగ్రవర్ణాలు తొక్కేసారు. గత 8 నెలలుగా దళిత మహిళా సర్పంచ్ ను పంచాయతీ ఆఫీస్ కు రాకుండా అడ్డుకొన్నారని బాపులపా పంచాయతీలో ప్రజలు కోడై కూస్తున్నారని గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం బాపులపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభకు హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోజు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి దళిత మహిళా సర్పంచ్ కమలాబాయ్ కి ఈరోజు స్వాతంత్ర్యం వచ్చింది. అందుకే ఈ రోజు పంచాయతీ ఆఫీస్ లో జరిగే గ్రామ సభకు వచ్చారు.పంచాయతీ అధికారులు గాని పనిచేసే సిబ్బంది గాని వార్డ్ సభ్యులు గాని ఈ రోజు నుండి ఆమె మాటకు విలువ ఇవ్వండి. అధికారాలు ఆమెకే ఉండాలి. అగ్రవర్ణాలు పరిపాలించడం కుదరదు. ఆమెకు అండగా మేముంటా ,స్టాఫ్ కూడా ఆమె చెప్పినట్లు నడుచుకోండి. ఆమెను పంచాయతీ ఆఫీస్ కు రాకుండా గత 8 నెలలుగా గుడ్డి పరిపాలన సాగి0చారు.ఈ రోజు నుండి చెల్లదు. బాపులపాడు పంచాయతీ ఆఫీస్ లోనే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తుంటే చూస్తూ ఊరుకోను అని చలమలశెట్టి హెచ్చరించారు. ఈ గ్రామ సభలో సెక్రెటరీ శేష పూర్నేశ్వరి, జెడ్ పి టి సి గంగాభవాని, ఎం పి పి నగేష్, ఈఓ పి ఆర్ డి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.